తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
28 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :



## బీఆర్‌ఎస్ పోరుబాటకు

# జన నీరాజనం



- కెసిఆర్ రాకతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం
- అడ్డగోలు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది
- కాంగ్రెస్ మెడలు వంచాలంటే ఆర్‌ఎస్ ప్రవీణ్‌ను పార్లమెంటుకు పంపించాలి 6లో..
- బిఆర్‌ఎస్ ఎన్నికల రోడ్ షోలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్

నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 27 (జనం సాక్షి):

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు హామీలతో నోటికి వచ్చిన మాటలతో ప్రజలను మభ్యపెట్టి కేవలం ఒకటిన్నర శాతం అధిక ఓట్లతో అధికారంలోకి వచ్చిందని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.





## నాణ్యత ప్రమాణాలతో ప్రజల్లో మమేకమవ్వాలి

### ఎమ్మెల్యే ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి

వనపర్తి బ్యూరో ఏప్రిల్ 27 (జనంసాక్షి)

ప్రజల్లో మమేకమై నాణ్యత ప్రమాణాలు పాటించి బిజినెస్ లో ముందుకెళ్లాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్ సమీపంలో గ్రేడ్ వన్ మర్చంట్ షాపులో అయిన ప్రారంభించారు. 6లో..



### మే 6న ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో

## ఈద్ మిలాప్

పటాన్చెరు ఏప్రిల్ 27 (జనంసాక్షి) మిగతా6లో

వచ్చే నెల 6న పటాన్చెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గస్థాయి ఈద్ మిలాప్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం పటాన్చెరులో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలోని ముస్లిం మత

## పోలీస్ తనిఖీల్లో 4,83,900/- నగదు సీజ్

### జిల్లా ఎస్పీ రితిరాజ్

గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 27 (జనం సాక్షి)

లోక్ సభ ఎన్నికల కోడ్ లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో, సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్ అధికారులు చేపడుతున్న వాహన తనిఖీలలో శనివారం 4,83,900/- రూపాయలను పోలీస్ అధికారులు సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటికి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. మనోపాడ్ మండల కేంద్రములో నిర్వహించిన వాహన తనిఖీలో 1,00,000/- రూపాయలు, ఐజ పట్టణం లో మేడికొండ ఎక్స్ రోడ్డు దగ్గర నిర్వహించిన వాహన తనిఖీలో 69,500/- రూపాయలు, ధరూర్ మండలం నర్సన్ దొడ్డి చౌరస్తా దగ్గర నిర్వహించిన వాహన తనిఖీలో 60,000/- రూపాయలు, రాజోలి లోకల్‌లో చెపట్టిన వాహన తనిఖీలో 102,000/- రూపాయలు, గద్వాల రూరల్ పరిధిలోని జమ్మి చెడ్‌లో నిర్వహించిన వాహన తనిఖీలో 52,400/- రూపాయలు, ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నీ పుల్లూరు చెక్ పోస్ట్ దగ్గర



చేపట్టిన వాహన తనిఖీలో 100,000/- రూపాయలు మొత్తం 4,83,900/- రూపాయలను ఏలాంటి రశీదు లేని వాటిగా గుర్తించి సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయల కొద్దీ ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు ,పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

## నిరుద్యోగులు పోటీ పరీక్షలకు

# సిద్ధం కండి..!

- టిఎస్‌పిఎస్‌సిని రక్షణ చేశాం
- మీ కష్టం వెనుక మీ తల్లితండ్రుల ఆశ ఉంది
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

మీ కష్టం వెనుక మీ తల్లితండ్రుల ఆశ ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని మెట్టు గడ్డ గ్రంథాలయాన్ని శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షల కోసం సిద్ధమవుతున్న విద్యార్థులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ మీ అందరి సహకారంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అందుకు మీరు చేసిన కృషి చాలా గొప్పదని ఆయన చెప్పారు. 6లో..

# ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించండి

**బీఎస్పీ బహుజన్ సమాజ్ పార్టీ మక్తల్ నియోజకవర్గం అధ్యక్షులు గువ్వలి తిరుపతి**



**మక్తల్ ఏప్రిల్ 27 (జనం సాక్షి):** ఉపాధి హామీ పని ప్రదేశాల్లో కూలీలకు కనీస సౌకర్యాలు మౌలిక వసతులు కల్పించాలని బీఎస్పీ పార్టీ మక్తల్ నియోజకవర్గ అధ్యక్షులు గువ్వలి తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనులు విస్తృతంగా జరుగుతున్న సందర్భంగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశాల్లో కూలీలకు మంచినీటి సౌకర్యం, నీడ సౌకర్యం కల్పించడంతోపాటు ఓఆర్ఎస్ పాకెట్లు పంపిణీ చేయాలన్నారు. కూలీల పనుల సమయాన్ని 7 గంటల నుంచి 11 గంటల వరకు కొనసాగించాలని ఎక్కువ సమయం వరకు చేయించడం వల్ల ఎండ దెబ్బ కొట్టి కూలీలు అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. దూరప్రాంతాలకు వెళ్లే కూలీలకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాల్లో క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులు పర్యవేక్షణ కొరవడిందన్నారు. ప్రభుత్వం ఉపాధి కూలీలకు పనికి ముందు, పని అయిపోయిన తర్వాత రెండు సార్లు ఫోటో అప్ లోడ్ చేసే పద్ధతిని వెనక్కి తీసుకోవాలని. వర్షాలు లేక వ్యవసాయేతర భూములు గట్టిగా మారాయని అట్టి ప్రదేశాల్లో కొలతలు పెట్టి కూలీలతో పనులు చేయించడం వల్ల భూమి గట్టిగా ఉండడంతో కొలతల ప్రకారం పనులు చేయక సరైన వేతనం పడక కూలీలు శ్రమదోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొలతలు లేకుండా పని కల్పించి కూలీలను ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**బిజినేపల్లి ఏప్రిల్ 27 (జనం సాక్షి)** మండల కేంద్రానికి చెందిన కరిగళ్ళ దస్తగిరి52 అనే వ్యక్తి అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని మండల టీఆర్ఎస్ నాయకులు నెల్లికంటి మహేశ్వర్ రెడ్డి పరామర్శించి మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో మంగికృపయ్య, మంగి మురళి, గుంపాల రాములు మొలగరపరశురాములు, ఆనందు, రిజ్వాను తదితరులు ఉన్నారు.



## సామేలు కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి అధ్యక్షులు

**(శ్రీరంగాపూర్ ఏప్రిల్ 27 (జనం సాక్షి)** పెబ్బేరు నుండి నాగసానిపల్లికి ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు మరణించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త నాగసానిపల్లె సామేలు చనిపోయిన వార్త తెలుసుకొని డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ ఆ కుటుంబాన్ని పరామర్శించి నివాళు లర్పించారు. వెంట శ్రీరంగాపూర్ మండల పార్టీ ప్రెసిడెంట్ రాములు యాదవ్, మండల రైతు సంఘం అధ్యక్షులు రాములు, బహుజన రమేష్, మండల పార్టీ గౌరవ అధ్యక్షులు ఈశ్వరన్న మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భీమన్న రవి, శ్రీనివాసులు, దేవేందర్లు పాల్గొన్నారు.



## గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య పరీక్షలు

**మల్దకల్ ఏప్రిల్ 27(జనం సాక్షి)** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారము గర్భిణీ స్త్రీలకు ప్రణాళిక ప్రకారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వారికి అవసరమైన ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేశారు. సాధారణ కాన్పులు అవ్వడానికి కొన్ని రకాల ఎక్సర్సైజ్లను ప్రాక్టీస్ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ స్వరూప రాణి, సిహెచ్ఓ వెంకట్ స్వామి, వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి




**ఏఐపికెఎంఎస్**

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్27 (జనం సాక్షి):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని, నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు. మండుటెండలో పనిచేస్తునా ఉపాధి కూలీలకు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలనీ, ఉపాధి హామీ పనిచేస్తున్న జాబు కార్డులు ఉన్న ప్రతి ఒక్కరికి 200 రోజులు పని కల్పించాలనీ కోరారు. రోజు కూలి 600 రూపాయలకు పెంచి ఇవ్వాలన్నారు. నారాయణపేట మండలం జిలాల్పూర్, ఏక్లాస్ పూర్ బైరం కొండ, గ్రామాలలో ఉపాధి కూలీ పని చేస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి ఉపాధి హామీ పథకంలో కూలీలకు మంచినీళ్ల టెంట్లు గడ్డ పారలు గంపలు వైద్యం కిట్టు ఇవ్వాలన్నారు. పనిచేస్తున్న కూలీలకు వారం వారం ఉపాధి కూలీ డబ్బులు ఇవ్వాలనీ, కొలతలు లేకుండా కూలి డబ్బులు రోజు ఒక్కరికి 600 రూపాయలు ఇవ్వాలనీ పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్ రాములు జిల్లా సహా కార్యదర్శి హాజీ జిల్లా నాయకులు బాలు, అంజప్ప, నరసమ్మ, శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వర్రెడ్డి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.




## ఆదిశిల క్షేత్రంలో భక్తులకు అన్నదానం

**మల్దకల్ ఏప్రిల్ 27 (జనం సాక్షి)** నడిగడ్డ భక్తుల ఇలవేల్పు ఆదిశిలా క్షేత్ర మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారికి మొక్కులు సమర్పించుకున్నారు. దేవాలయంలో ఉదయం అభిషేకాలు, అర్చనలు, అలంకార సేవ, నివేదన, మంగళహారతి నిర్వహించారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు మల్దకల్ గ్రామానికి చెందిన కుమ్మరి మల్లకంటయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కుమ్మరి నరసింహులు అన్నదానం ఏర్పాటు చేయగా దేవాలయ చైర్మన్ ప్రహ్లాద రావు, అర్చకులు రవి పూజలు నిర్వహించి ప్రారంభించారు.

# ప్రమాదకరంగా మారిన సీసీ రోడ్డు



**మల్దకల్ ఏప్రిల్ 27 (జనం సాక్షి)** మండల కేంద్రంలోని దేవాలయం రోడ్డులో ఇటీవల రూ 40 లక్షలతో సిసి రోడ్డు వేశారు. ఐజ గద్వాల రోడ్ నుండి దేవాలయం వరకు సిసి వేయగా దేవాలయ సమీపంలోని 100 మీటర్లు సీసీ రోడ్ నిధులు లేక వేయలేదు. దీంతో సీసీ రోడ్డు ఎత్తు ఉండి ప్రయాణికులు గమనించక పలువురు క్రిందపడి గాయాలపాలయ్యారు. రోడ్డు డౌన్ ఉండడంతో గమనించనీ భక్తులు ఇక్కడికి రాగానే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. కనీసం రోడ్డు లెవెల్ కూడా చేయకుండా ఎత్తు ఉండేలా చేసి సీసీ రోడ్డు వేయడం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ సూచిక బోర్డైన ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. అసంతృప్తిగా రోడ్డు వేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురై ప్రమాదాలకు గురవుతున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.



## జూపల్లి కృష్ణారావు మంచి మనసున్న రాజకీయ నాయకుడు

**ఎంపీటీసీ జిల్లా ఫోరం అధ్యక్షులు ఇంద్రకంటి వెంకటేష్**

**వీపనగండ్ల, ఏప్రిల్ 27 (జనం సాక్షి)** వీపనగండ్ల మండల పరిధిలోని సంగినేనిపల్లి గ్రామంలో గతవారం క్రితం అనారోగ్యంతో మృతి చెందిన మైలారం బాలయ్య కుటుంబానికి మరియు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వార్డు నెంబర్ మీసాల రాజుకు కలిపి ఒక్కొక్కరికి శనివారం రోజు 5000 రూ"ఆర్థిక సహాయం రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం మంత్రి ముఖ్య అనుచరులు ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్రకంటి వెంకటేష్, వికలాంగుల సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు మీసాల మోహన్ ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేదలకు సహాయం చేస్తూ వారిని ఆదుకోవడంలో జూపల్లి కృష్ణారావు ఎప్పుడు ముందుంటారని వారు అన్నారు. ఆర్థిక సహాయం పొందిన వారు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీసాల కురుమయ్య, ఉడుత కురుమయ్య, గోవుల నాగరాజు, సగణమోని జగదీష్, మీసాల రాజు తదితరులు పాల్గొన్నారు.

# బూత్ కమిటీలతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ సతీష్ కుమార్



**కోహెడ ఏప్రిల్ 27 (జనం సాక్షి):** మండలంలోని శనిగరం, తంగళ్లపల్లి,గుండారెడ్డిపల్లి, బస్వాపూర్, ఆరెపల్లి, పోరెడ్డిపల్లి,నాగసముద్రాల, బత్తులవానిపల్లి, రాంచంద్రాపూర్, ఎర్రకుట్టపల్లి, గ్రామాల బూత్ కమిటీలతో సమావేశమావేశంలో హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు వొడితేల సతీష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ను ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి, సీనియర్ నాయకులు కొక్కుల సురేష్, ఆవుల మహేందర్, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, ముఖ్య నాయకులు, మాజీ సర్పంచ్లు తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం గ్రామ ఐకెపి కేంద్రంలో వరి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

**సిపిఐ నాయకులు**

**వీపనగండ్ల, ఏప్రిల్ 27 (జనం సాక్షి).**

వీపనగండ్ల మండలంలోని బొల్లారం గ్రామ ఐకెపి కొనుగోలు కేంద్రాలకు రైతులు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనాలని, కేంద్రాల వద్ద రైతులకు వసతులు కల్పించాలని సిపిఐ అనుబంధ ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వంకా గోపాల్ డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో బొల్లారం లో ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి, రైతులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ.. వారం రోజుల క్రితం రైతులు తెచ్చిన వరి ధాన్యం ఇంకా కొనుగోలు చేయలేదన్నారు. తీవ్రమైన ఎండలు ఉన్నాయని రెండు రోజుల్లో ప్రభుత్వం నిర్దేశించిన 17% తేమ వస్తుందని అన్నారు. తేమశాతం వచ్చిన వారం రోజులపాటు ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా



ఉండడం సరికాదని వారు ప్రశ్నించారు. కొన్ని గ్రామాల్లో ఇంకా కేంద్రాలను తెరవలేదని వెంటనే తెరవాలని, ధాన్యం తెచ్చిన చోట ఇంకా కొనలేదని, వెంటనే కొనాలని డిమాండ్ చేశారు. కొన్న ధాన్యం వెంటనే మిల్లులకు తరలించేందుకు లారీలను అందుబా టులో ఉంచాలన్నారు. బొల్లారం ఐకెపి కేంద్రంలో ఇంతకుముందే కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని మిల్లులకు తరలించడానికి సరైన వాహనాలు లేకపోవడంతో ఇంకా ఐకెపి కేంద్రంలోనే బస్తాలు ఉన్నాయని వెంటనే లారీలను తెప్పించి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ధాన్యం కొన్న రెండు రోజుల్లో రైతుల అకౌంట్లో డబ్బులు ప్రభుత్వం జమ చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి వసతులు లేవన్నారు. నీళ్లు, నీడ, ఓఆర్ .స్ ప్యాకెట్స్, ప్రాథమిక చికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు.వసతులు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కొనుగోలు, చెల్లింపులు, వసతుల జాప్యం చేస్తే సిపిఐ ఆధ్వర్యంలో కేంద్రాల వద్ద ధర్నా చేస్తామని హెచ్చరించారు. సిపిఐ జిల్లా నాయకులు చల్మారెడ్డి, ఎం. కురుమయ్య, మండల నాయకులు ఎండి. అమీర్, దగడపల్లి కురుమయ్య, చింతకుంట గోవిందు, తూళ్ళ నరసింహ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల సన్నాహక కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు వెంకటేష్

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 27 (జనం సాక్షి)**

నాగర్ కర్నూల్‌లో జరిగిన ఎన్ఎస్‌యుఐ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు వెంకట్ బల్మూర్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశంలో వెంకటేష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవిని 7 నియోజకవర్గాల ఎన్ ఎస్ యూ ఐ నాయకులు మల్లు రవి గెలుపు కోసం కృషి చెయ్యాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే దేశ భవిష్యత్తు భవితవ్యం మారుతుంది అని ,గత దశాబ్ద కాలం పాటు బీజేపీ కేవలం మాటలకే పరిమితం అయ్యింది అన్నారు. గత ఎన్నికలలాగే కాంగ్రెస్ పార్టీని గెలిపియాలన్నారు.

# రఘునందన్ రావు గెలిపించండి

## మోడీ నాయకత్వాన్ని బలపరచండి

**తూప్రాన్ ఏప్రిల్ 27( జనం సాక్షి):**

మెదక్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి రఘునందన్ రావును గెలిపించి మోడీ నాయకత్వాన్ని బలపరచాలని బిజెపి గుర్తుకు ఓటు వేయాలని తూప్రాన్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు జానకిరామ్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు తూప్రాన్ మున్సిపల్‌లో 15వార్డ్ 12బూత్‌లో ప్రచారం చేయడం నిర్వహించారు. 10 సంవత్సరాలుగా మోడీ అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని పేదలకు ఉచిత బియ్యం మోడీ అందిస్తున్నారని అన్నారు దేశంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడాలంటే బిజెపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. టిఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని గెలిపించిన ఓటు వృధా అవుతుందని బిజెపి అభ్యర్థిని మాత్రమే గెలిపిస్తే దేశంలో మోడీ మరోసారి ప్రధానమంత్రి అవుతారని అన్నారు. ఈ



కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ అధ్యక్షుడు భూమన్నగరి జానికిరామ్ గౌడ్, జనరల్ సెక్టరీ సంపత్ గౌడ్, మధు, పోతరాజు నాగరాజు, రాకేష్, కార్తీక్, మధుసూదన్, వినయ్, శ్రీశైలం వంశీ, పాల్గొన్నారు.



## వికసిత భారతే బిజెపి లక్ష్యం

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 27 (జనం సాక్షి):**

వికసిత భారతే బిజెపి లక్ష్యమని ఆసంకల్పంతో ప్రతి ఒక్కరూ పని చేయాలని బిజెపి మండల నాయకులు అన్నారు. శనివారం నారాయణపేట మండలం బైరంకొండ గ్రామంలో అన్ని బూత్‌లలో బిజెపి మేనిఫెస్టోను ప్రతి ఇంటికి చేరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వరుసగా మూడో సారి కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రజలు సంకల్పంతో ఉన్నారని అన్నారు. ఆ సంకల్పాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందేలా చూడాలని అన్నారు. బిజెపి మేనిఫెస్టో అందరికీ యోగ్యంగా ఉందని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ దేశ రక్షణ, సనాతన ధర్మ రక్షణ,అన్ని వర్గాల అభ్యున్నతి కట్టుబడి పని చేస్తున్నారని అన్నారు. ఈ సారి 4 వందలకు పైగా సీట్లు ఇచ్చి మూడో సారి ప్రధానిగా నరేంద్ర మోడీని చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమకృష్ణ, కిట్టు, భింశప్ప, ఉసేనప్ప, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితుడికి అప్పగించిన కృష్ణ ఎస్సై నవీద్




**కృష్ణ ఏప్రిల్ 27 (జనం సాక్షి)**

మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో ముడుమాల్ గ్రామానికి చెందిన ఆనంద్ పూజారి మరియు రాయచూర్‌కి చెందిన శరణబసవ అనే వ్యక్తులు తమ సెల్ ఫోన్‌ను పోగొట్టుకొని కృష్ణ పోలీసుల సహాయంతో సిఈఐఆర్ పోర్టల్‌లో అప్లై చేయగా కృష్ణ పోలీసులు ఆధునిక టెక్నాలజీ ఆధారంగా సిఈఐఆర్ ద్వారా ఫోన్లను రికవరి చేశారు. కృష్ణ ఎస్సై నవీద్ శనివారం బాధితులకి మొబైల్ ఫోన్లను అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై నవీద్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ సెల్ ఫోన్ దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్నట్లయితే వారు సిఈఐఆర్ ద్వారా అట్టి నెంబర్ ను వెబ్సైట్లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందుపరచాలని అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్‌ని పట్టుకోవడం జరుగుతుందని కావున ప్రజలు సిఈఐఆర్ అప్లికేషన్ సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ తెలియజేశారు. ఎవరికైనా మొబైల్ ఫోన్లు అనుమానిత వస్తువులు ఇతర విలువైన వస్తువులు దొరికితే సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్లో అప్పగించాలన్నారు. అంతేకానీ అలాంటి వస్తువులను తమ దగ్గర ఉంచడం వల్ల నేరమని ఎస్సై ఎస్ఎమ్. షేక్ మహమ్మద్ నవీద్ తెలిపారు. ఫోన్ పోగొట్టుకున్న ఆనందం పూజారి, శరణబసవ, బాధితుడు ఎస్సై, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.



## కెసిఆర్ రోడ్ షోకు కదిలిన వీపనగండ్ల గులాబీ దళం

**వీపనగండ్ల, ఏప్రిల్ 27 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రచారంలో భాగంగా శనివారం నాడు మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు రోడ్ షోకు వీపనగండ్ల మండల కేంద్రం నుండి మాజీ రైతు బంధు సమితి సమన్వయ అధ్యక్షుడు ముంత మల్లయ్య యాదవ్, బిఆర్ఎస్ యువ నాయకులు ముంత శివ యాదవ్ ఆధ్వర్యంలో మహిళలు ప్రజలు యువకులు భారీ సంఖ్యలో రోడ్ షోకు బయలుదేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ గెలుపు ఖాయమని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ ఏకకాలంలో చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మే 13 వ తారీకున జరిగే లోక్ సభ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలని వారు ప్రజలను కోరారు.

## వాహన తనిఖిల్లో 1,20,000/- రూపాయలు పట్టివేత



**కృష్ణ ఏప్రిల్ 27 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున కృష్ణ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని చెగుంటా చెక్ పోస్ట్ వద్ద పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు వాహనాల తనిఖీలు నిర్వహించగా కర్ణాటక నుండి వస్తున్న శివప్ప తం/ నింగప్ప యాదగిరి జిల్లాకు చెందిన వ్యక్తి వాహనం తనిఖీ చేయగా 1,20,000/- రూపాయలు పట్టుకోవడం జరిగింది. అట్టి డబ్బులకు ఎలాంటి రసీదు లేనందున వాటిని గ్రివియస్ కమిటీకి పంపించడం జరిగిందని కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు 50 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లారాదని ఒకవేళ తీసుకువెళ్తే వాటికి సంబంధించిన తగిన పత్రాలు కలిగి ఉండాలని లేనియెడల అట్టి రూపాయలను సీజ్ చేసి గ్రీవియస్ కమిటీకి పంపించడం జరుగుతుందని ఎస్ఐ నవీద్ తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీసులు, సాయుధ బలగాలు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్‌లో బిఆర్ఎస్‌కు డిపాజిట్ రాదు

## మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

పాలమూరును ఆరోజు గోస పెట్టి ఈరోజు కేసీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలమూరు తెలంగాణ ఉద్యమాన్ని బ్రతికించడమే కాకుండా కెసిఆర్‌కు రాజకీయ బిక్ష కూడా పెట్టిందన్నారు. తెలంగాణ ఏర్పాటు అయిన తర్వాత ముఖ్యమంత్రి అయినా కేసీఆర్ తనకు బిక్ష పెట్టిన పాలమూరును తుంగలో తొక్కి, పాతిక లక్షల ఎకరాలకు సాగునీరు అందించే పాలమూరు రంగారెడ్డిని నిర్వీర్యం చేసి, కాళేశ్వరం ప్రాజెక్టుకు లక్ష కోట్ల రూపాయలు పెట్టి మొదటి ద్రోహం చేశారని ఆయన మండిపడ్డారు. ఏ కృష్ణ నది నీరు కోసం అయితే ఉద్యమాలు జరిగాయో, ఏ పోతిరెడ్డిపాడు కోసం పాలమూరు ప్రజలు గొంతెత్తి తెలంగాణ రాష్ట్ర రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారో వాటన్నింటిని కాదని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డితో కుమ్మక్కు రాజకీయాలకు పాల్పడి మన పాలమూరు ప్రజలను నిలువున కెసిఆర్ మోసం చేశారని ఆయన ఆరోపించారు. 93 వేల క్యూసెక్కుల నీటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పోతిరెడ్డిపాడు నుంచి దొంగచాటుగా దోచుకు పోతుంటే జగన్మోహన్ రెడ్డితో చీకటి ఒప్పందం కుదుర్చుకుని ఆంధ్రప్రదేశ్ లోని ఎంపి సీట్ల కోసం లాలూచీ పడి టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్‌గా మార్చింది కేసిఆర్ స్వార్థం కాదా అని ఆయన ప్రశ్నించారు. భిక్ష పెట్టిన పాలమూరును సస్యశ్యామలం చేస్తా, వేలకొద్దీ కంపెనీలు తెచ్చి నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తా అని కాకమ్మ కబుర్లు చెప్పి పది సంవత్సరాల కాలంలో ఒక్క సాగునీరు ప్రాజెక్టు పూర్తి చేయలేదనీ, పట్టుమని పది కంపెనీలు కూడా పాలమూరుకు తేలేదన్నారు. 2004 -2014 మధ్య కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి అన్ని హామీలను తూ.చా తప్పకుండా అమలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, ఆనాడు ఇచ్చినటువంటి వాగ్దానాలు అన్నింటిని అమలు చేశామని ఆయన స్పష్టం చేశారు. అంతేకాక తెలంగాణ ఇస్తామని, రాష్ట్రం ఇస్తే ఆంధ్రప్రదేశ్ లో నష్టపోతామని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ ఓడిపోతుందని కనీసం డిపాజిట్ కూడా దక్కదని తెలిసి కొత్త నాటకాలకు బిఆర్ఎస్ తెరలేపిందని ఆన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్తూర్, చంద్రకుమార్ గౌడ్, ఎన్ పి వెంకటేష్, ఏర్పుల నాగరాజు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, బెనహర్, ఐ ఎన్‌టియుసి రాములు, మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

## ఎచ్‌సి తిమ్మారెడ్డి

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 27 (జనం సాక్షి):**

ప్రజలు తమ ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని హెడ్ కానిస్టేబుల్ తిమ్మారెడ్డి అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతపై, భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని తెలిపారు. నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక గ్రామాలైన కొల్లంపల్లి, లింగంపల్లి గ్రామాలలో కేంద్రం సాయుధ పోలీసు బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ తిమ్మారెడ్డి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక గ్రామాలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కువినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, సర్వ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.



# ఎల్కూర్ అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

**మల్దకల్ ఏప్రిల్ 27(జనంసాక్షి)**

మల్దకల్ మండలం ఎల్కూరు గ్రామంలోని శనివారం అంగన్వాడి కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే,స్కూల్ డేను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి అంగన్వాడీ విద్యార్థులకు జాతీయ విద్యా హక్కు పాలసీ ప్రకారం అంగన్వాడి కేంద్రాలలో కొత్త సిలబస్ ప్రకారం మంచి అలవాట్లను సంభాషణలు, ఆటలు, పాటలు, కథలు, శాస్త్రీయ పరిజ్ఞానం. సృజనాత్మకత వంటి అంశాలతో కొత్త సిలబస్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. అంగన్వాడి చిన్నారులకు సంవత్సరంలో మూడుసార్లు అభివృద్ధి సూచికలను అంగన్వాడీ టీచర్లు నిర్ధారించి,వారి అభ్యాసన మూలాలను అనుసరించి స్టార్స్ ఇచ్చి పిల్లలకు అసెస్మెంట్ చేయడం జరుగుతుందని,తద్వారా పిల్లలకు ప్రాథమిక విద్య అభ్యసించుటకు బడికి సంసిద్ధం చేయడం జరుగుతుందని వివరించారు. అనంతరం అంగన్వాడి టీచర్ శ్రావణితన కేంద్రంలోని చిన్నారులతో ఈ సంవత్సరంలో నేర్చుకున్న కృత్యాలను ప్రదర్శింప చేశారు.ప్రత్యేక డ్రెస్ కోడ్‌లో మూల్యాంకన పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శమీమ్, సునీత, హేమలత, బుడ్డమ్మ, విజయనిర్మల పిల్లల తల్లిదండ్రులు చిన్నారులు అయాలు పాల్గొన్నారు.

# బిజెపితోనే భారత భవిష్యత్తు

## బిజెపి పేట ప్రహరీ సదానంద రెడ్డి

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 27 (జనం సాక్షి):**

భారత దేశ భవిష్యత్తు బిజెపి తోనే సాధ్యమని నారాయణపేట బిజెపి ప్రహరీ సదానంద రెడ్డి అన్నారు.శనివారం నారాయణపేట పట్టణంలోని 14వ వార్డులో పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డి.కే.అరుణ ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ దేశ హితం కోసమే పనిచేస్తూ ప్రపంచ దేశాల్లో భారత్ ను వాటి సరసన నిలబెట్టారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని అన్నారు.దశాబ్ది సంవత్సరాలుగా పరిష్కారం కాని సమస్యలను ప్రధాని నరేంద్రమోడీ పరిష్కరించారని అన్నారు.5 వందల ఏళ్లుగా హిందువుల ఆరాధ్య దైవం అయిన శ్రీరాముడిని ఎండకు వానకుచలికి గాలికి గుడారం కింద వదిలి పెట్టారని అన్నారు.కానీ నరేంద్రమోడీ శ్రీరామునికి దివ్యమైన మందిరం నిర్మించి ధర్మాన్ని కాపాడారని అన్నారు.బిజెపికి 4వందలకు పైగా సీట్లు గెలిపించి మనమంతా శ్రీ రాముడిని దర్శించుకుని తరిద్దామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఆరు గ్యారెంటీ ల్లో ఒక్క హామీ నెరవేర్చలేదని విమర్శించారు.పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసి అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి రైతులను మోసం చేసిందని అన్నారు..కానీ నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసే అనేక పతకాలను అమలు చేస్తున్నారని అన్నారు.ఎకరాకు అవసరమయ్యే ఎరువులపై 19 నుంచి 20 వేల సబ్సిడీ ఇస్తున్నారని గిట్టుబాటు ధర పెంచారని, కూలీలకు రోజు కూలీ 3 వందలకు పెంచారని, తంచన్‌గా ఏడాదికి కిసాన్ సమ్మాన్ కింద 6వేల ఆర్థిక సహాయం రైతులకు అందిస్తున్నారని అన్నారు.కానీ రైతులకు లేనిపోని ఆశలు చూపి అడియాశలు చేసిన కాంగ్రెస్ కు రైతులు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘు రామయ్య గౌడ్ ,సిద్ది వెంకట్రాములు, అపిరెడ్డి పల్లి రాము, నక్క సత్యనారాయణ, గౌరీ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామంలో జోరుగా బిజెపి ఎన్నికల ప్రచారం



**మక్తల్ ఏప్రిల్ 27 (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శనివారం మక్తల్ మండల ప్రెసిడెంట్ చిట్యాల లక్ష్మణ్ ఆధ్వర్యంలో చిట్యాల మరియు పసుపుల గ్రామంలో ఎన్నికల ప్రచారంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీ.కొండయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు అడిగే నైతిక హక్కు లేదని గెలిచిన అన్నారు. 100 రోజుల్లో ఆరు గ్యారంటీల హామీ నెరవేరుస్తామని చెప్పి నేటికి నెరవేర్చలేదన్నరు. అడ్డగోలుగు హామీలిచ్చి రాష్ట్రాన్ని దోచుకుతిన్న కల్వకుంట్ల కుటుంబానికి కూడా ఓటు అడిగే నైతిక హక్కులేదని అన్నారు. బిజెపి అభ్యర్థి డీ.కే.అరుణమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడి పది సంవత్సరాల కాలంలో కఠినమైన హామీలను నెరవేర్చి దేశ భద్రత వ్యవహారం నుండి దేశ ఆర్థిక వ్యవస్థ వరకు అన్ని విధాలుగా అభివృద్ధి దిశగా పరుగులు తీసిందని భారత ప్రజలు బయటి దేశాలలో సగర్వంగా తిరుగుతున్నారంటే దానికి కారణం బిజెపి ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 60 సంవత్సరాలు పాలించిన సరిహద్దు ప్రాంతంలో ఎప్పుడు అల్లర్లు జరిగిన సైనికుల మొండెలు మాత్రమే భారత్ కు లభించేవి అన్నారు. ప్రస్తుతం అల్లర్లు జరిగినప్పుడు మన దేశ సైనికులు పట్టుబడిన సురక్షితంగా భారతదేశానికి పంపిస్తున్నారని దీనికి కారణం మోడీ ప్రభుత్వం అని ప్రజలకు వివరించారు. బిజెపి అభ్యర్థి అరుణమ్మకు అవకాశం ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి, కుర్వ హనుమంతు, కావాలి వెంకటేష్, సుకన్య శేఖర్, బి.వెంకటయ్య, శ్రీనివాసు, శంకర్ తదితరులు పాల్గొన్నారు

# పిడిఎస్ రైస్ సీజ్

## వ్యక్తిపై కేసు నమోదు

## జిల్లా ఎస్పీ రీతి రాజ్

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 27 (జనం సాక్షి)**

శాంతి నగర్ పట్టణంలో ఒక ఇంట్లో అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచినట్లు పోలీస్‌లకు సమచారం రాగ శాంతి నగర్ పోలీసులు రైడ్ చేసి 221 సంచులలో 114 క్వింటాల పిడిఎస్ రైస్‌ను గుర్తించి సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. గద్వాల జిల్లాలోని శాంతి నగర్ పట్టణములోని కోయిల దిన్నే రోడ్డు నందు ఒక ఇంట్లో ప్రభుత్వం పేదలకు పంచే పిడిఎస్ బియ్యం ఉన్నట్లు సమచారం రాగా శాంతి నగర్ సిఐ కెవిస్ రత్నం ఆధ్వర్యంలో ఎస్సై సంతోష్ తన సిబ్బందితో కలిసి ఆ ఇంటి పై రైడ్ చేసి పిడిఎస్ బియ్యంను గుర్తించడం జరిగింది. వాటిని పరిశీలించగా 117 సంచులలో 62 క్వింటాలు బియ్యంను, 104 సంచులలో 52 క్వింటాల బియ్యం, నూకలు మొత్తం 221 సంచులు, 114 క్వింటాలు ఉన్నట్లు గుర్తించి ఇంటి యజమాని తెలుగు భాస్కర్‌ను ,రైస్‌ను సీజ్ చేసి నిందితుడిపై శాంతి నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

**మహబూబ్ నగర్ లో కేసీఆర్ పోరుబాట కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుండగా జడ్చర్లలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి తో పాటు జడ్చర్ల బిఆర్ఎస్ పార్టీ యువనేత , ఎంపిటీసీ చించోడ్ అభిమన్యు రెడ్డి కలిశారు. మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



# కొత్వాల్ మాటలు ఆక్షపనియం

- బిజెపి ముస్లింలకు వ్యతిరేకం కాదు
- మహబూబ్ నగర్‌లో డీకే అరుణ గెలుపు ఖాయం
- మహబూబ్ నగర్ పార్లమెంట్ బిజెపి అధికార ప్రతినిధి కె.రాములు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ డికె అరుణ ను ఉద్దేశిస్తూ మాట్లాడిన విధానం ఆక్షేపనీయమని మహబూబ్ నగర్ పార్లమెంట్ బిజెపి అధికార ప్రతినిధి కే రాములు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..డీకే అరుణ ఈ జిల్లా ప్రాజెక్టుల సాధన కోసం హైదరాబాద్ వరకు పాదయాత్ర చేయలేదా అన్నారు. డీకే అరుణ రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడే ముందు రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ఇక్కడి



నుండి ప్రారంభం అయిందో వారు తెలుసుకోవాలన్నారు. ఏబీవీపీ నుండి రేవంత్ రెడ్డి ప్రయాణం ప్రారంభమైందని, ఆయన స్వయంగా నేను ఆర్‌యస్ఎస్ కార్యకర్తను అని ఎన్ని సార్లు చెప్పుకున్నారు మీకు తెలియదా అని ఆయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి కల్వకుర్తి నుండి కొడంగల్ కు వలస వచ్చి గెలిచారని, ఇన్ని సంవత్సరాల్లో నియోజక వర్గాన్ని ఏమి అభివృద్ధి చేశారు మీకు తెలియదా అన్నారు. బిజెపి రాజ్యాంగాన్ని మారుస్తుందని దుష్ప్రచారం చేయడం సరికాదని, సాక్షాత్తూ అంబేద్కర్ వచ్చి రాజ్యాంగాన్ని మారుద్ధమని అన్న కూడా మేము అంగీకరించమన్నారు. బిజెపి ముస్లిములను వేదిస్తుందని వారిలో అభద్రతా భావాన్ని కల్పించేందుకు కొత్వాల్ ప్రయత్నిస్తున్నారని, మిమ్మల్ని నమ్మే పరిస్థితుల్లో ముస్లిం సోదరులు లేరన్నారు. ఎందుకంటే దేశంలో ఎక్కడ కూడా,ఈ పదేళ్ళ లో ఒక్క చిన్న మత ఘర్షణ జరగకపోవడమే నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా మిమ్మల్ని తొక్కేసిందని కొత్వాల్ ఈ విషయాన్ని మీరు గమనించాలని సూచించారు. మహబూబ్ నగర్ లో డీకే అరుణ గెలుపు ఖాయమని ఆయన భీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.రమేష్ కుమార్, పి. సత్యం, క్రిశనవర్దన్ రెడ్డి,గడ్డం గోపాల్, అచ్చు గట్ల అంజయ్య, కౌన్సిలర్‌లు రామాంజనేయులు, చెన్న వీరయ్య, తిరుపతి రెడ్డి, కె. సతీష్ కుమార్, నారాయణ యాదవ్, జాజం సుబ్రమణ్యం, లింగ మయ్య గౌడ్, రాజుగౌడ్, తదితరాలు పాల్గొన్నారు.



## ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మక్తల్ ఏప్రిల్ 27 (జనం సాక్షి)**

మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహా గౌడ్, పార్టీ పట్టణ అధ్యక్షులు జె.చిన్న హన్మంతు, మున్సిపాలిటీ కౌన్సిలర్ అన్వర్ భాయ్, గోవర్ధన్ రెడ్డి, జుట్ల శంకర్, బూత్పూర్ రఘుపతి రెడ్డి, సాయిరాం రాజు, నాయుడు, కె.రవికుమార్, జుట్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

**మక్తల్ ఏప్రిల్ 27 (జనం సాక్షి)**

అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టుకున్న సంఘటన మక్తల్ మండలంలోని మద్వార్ గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ తెలిపిన భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్వార్ గ్రామానికి చెందిన బి. భీమేష్ అనే వ్యక్తి నుంచి 60.6 లీటర్ల లిక్కర్ వాటి విలువ 29,760/- రూపాయలు మరియు అదే గ్రామానికి చెందిన బుడ్డ బోయి నాగేష్ అనే వ్యక్తి 17.28 లీటర్ల లిక్కర్ వాటి విలువ 17,280/- రూపాయల లిక్కర్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్ లో అప్పగించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అక్రమంగా మద్యం తరలిస్తున్న భీమేష్, నాగేష్ ల పై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు ఎవరు అక్రమంగా మద్యం నిల్వ



ఉంచరాదు మరియు తరలించరాదని చెప్పారు. ఒకవేళ అక్రమంగా మద్యం తరలిస్తే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## సమాజ సేవలో జాండ్ర సంఘం

### వైకుంఠ రథం ప్రారంభించిన సంఘం నాయకులు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

సమాజ సేవకు ఉపయోగించేందుకు జాంద్ర సంఘ ఆధ్వర్యంలో జాంద్ర సంఘం సభ్యులు శనివారం వైకుంఠ రథాన్ని ప్రారంభించారు. ఈ వైకుంఠ రథాన్ని కుల పెద్దలైన కోట్ల గుండప్ప కుమారుడు కోట్ల రాములు బహుకరించారని, ఈ రథం కులాల కతీతంగా అందరికీ అందుబాటులో ఉంటుందని జాంద్ర సంఘం జిల్లా అధ్యక్షుడు మహేందర్ తెలిపారు. ఈ రతాన్ని కులాలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉంచుతామనీ, ఈ రతాన్ని బహుకరించిన వారికి అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో జాండ సంఘం నాయకులు కనికే లింగమయ్య, కాళ్ళ బుగ్గన్న, జాంద్ర సంఘ కౌన్సిలర్లు అంజయ్య, చెన్న వీరయ్య, బుట్ట వేదా, కో ఆప్షన్ రామలింగం, యువజన సంఘం అడక్ష్యుడు పవన్, మరియు కులపెద్దలు పాల్గొన్నారు..



## దేశంలో రామరాజ్యం రావాలంటే కేంద్రంలో బిజెపి అధికారంలోకి రావాలి

### మహబూబ్ నగర్ అభివృద్ధి చెందాలంటే డీకే అరుణ గెలవాలి

### బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్‌లోని 9వ వార్డు పాలకొండలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట కిరణ్ కుమార్ రెడ్డి స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి మహబూబ్ నగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణకు మద్దతుగా శనివారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతు ఈ ఎన్నికలు దేశానికి సంబంధించిన ఎన్నికలనీ, దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బిజెపికి ఓటు వేయాలని, మహబూబ్ నగర్ అభివృద్ధి చెందాలంటే డీకే అరుణ ను గెలిపించాలని ఆయన కోరారు. దేశంలో రామరాజ్యం రావాలంటే కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, మళ్లీ ప్రధానిగా నరేంద్ర మోడీ కావాల్సన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు నాయకులు మూస వంశీ, వెంకటయ్య, అజయ్, శ్రీను, మురళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాష్టస్తాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థులు ఎంపిక

**మక్తల్ ఏప్రిల్ 27 (జనం సాక్షి)**

రాష్టస్తాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థులు ఎంపికైనట్లు కోచ్ జగదీష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 12 వ తేదీన నారాయణపేట జిల్లాలో మరియు మహబూబ్ నగర్ జిల్లాలో, జోగులాంబ గద్వాల్ జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలో మక్తల్ ఈనాడు లక్ష్య స్టూడెంట్స్ మంచి ప్రతిభ కనపరిచి ఈ నెల 28 వ తేది సూర్యాపేట జిల్లాలో జరిగే 3 వ మిడిల్ లాంగ్ డిస్టెన్స్ రాష్టస్తాయి అథ్లెటిక్స్ పోటీలకు 15 మంది ఎంపిక తెలిపారు. ఎంపికైన విద్యార్థుల మాధవి, హర్షిత, భవిత, అనూష, మానస, హారిక, స్ఫూర్తి, హన్సిక, అలేఖ్య, శ్రీకాంత్, నరాఘవేంద్ర, బసంత్, రాజేశ్వరి, నిఖిల్, వైషలి ఎంపిక అయ్యారు.



## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు తరలిన పేట జట్టు



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

సూర్యాపేటలో ఈ నెల 28న జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ పోటీలకు నారాయణపేట జిల్లా జట్టు బయలుదేరింది.క్రీడాకారులకు సిడిపిఓ శ్రీలత జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రమణ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో రాణించి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. వీటికి కోచ్ గా జగదీష్ వ్యవహరిస్తారని తెలిపారు.

# బిఆర్ఎస్ పోరుబాటకు జన నీరాజనం

దుర్మార్గపు కాంగ్రెస్ మెడల్ వంచాలంటే నాగర్ కర్నూల్ నుండి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగర్ కర్నూల్ లో రోడ్ షో కార్నర్ మీటింగ్ బస్టాండ్ సమీపంలో జరిగింది. బస్సు యాత్ర రోడ్ షో ఉయ్యాలవాడ నుండి నాగర్ కర్నూల్ బస్ స్టాండ్ వరకు కొనసాగింది. బిఆర్ఎస్ చేపట్టిన పోరుబాటకు వేలాదిమంది జనం నిరాజనం పలికారు. ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఆగం చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఓడించకపోతే పాలమూరు ప్రజల బతుకులు ఆగమైపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి బిజెపి ప్రధాని మోడీ అక్కరకురాని సుట్టంగా మారారని ఆయన విరుచుకపడ్డారు. బేటి పడావో బేటి బచావో అన్న నినాదం కాగితాలకే పరిమితం అయ్యిందని ఆయన అన్నారు. చట్ట ప్రకారం ప్రతి జిల్లాకు ఒక నవోదయ పాఠశాల మంజూరు చేయవలసి ఉండగా తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఒక్క నవోదయ పాఠశాలను కూడా మంజూరు చేయలేదని దేశంలో 157 మెడికల్ కళాశాలలో మంజూరు చేస్తే తెలంగాణకు ఒకటి కూడా మంజూరు చేయలేదని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించలేదని తనపై రైతు మోటార్లకు మీటర్లు పెట్టాలని ఒత్తిడి తెస్తే తెగించి మీటర్లు పెట్టేదేలేదని తెలిపానన్నారు. 14 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమ సాగించి రాష్ట్రాన్ని సాధించుకున్నామని వాటి సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అధికారంలో ఉండి సస్యశ్యామలం చేయడంతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పథకాలను ప్రవేశపెట్టి వలసలను నివారించి సుభిక్ష పాలమూరు జిల్లాగా రూపొందించడం జరిగిందని వివరించారు. అడ్డగోలు హామీలతో ప్రజలను మోసం చేసి గత శాసనసభ ఎన్నికల్లో ఒకటిన్నర శాతం ఓట్ల తేడాతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలల పాటు దుర్మార్గపు పాలన సాగిస్తున్నారని గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కూడా అమలు చేయకుండా ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయకుండా రేవంత్ రెడ్డి సర్కారుకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం నిర్వహించేందుకు పార్లమెంటు ఎన్నికలలో విద్యావేత్త అయిన డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించవలసిన బాధ్యత పార్లమెంటు పరిధిలోని ప్రజలకు ఉందని అన్నారు.

## పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ

ఎంతో ఉజ్వల ఉద్యోగ భవిష్యత్తు ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలోని ప్రజలకు సేవలు అందించేందుకు రాజకీయాల్లోకి రావడం జరిగిందని తెలిపారు. ప్రజల ంతా తనను నడిగడ్డ నుండి పార్లమెంటుకు పంపిస్తే ఈ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం ప్రపంచ పటంలో ఉండే విధంగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు. నాగర్ కర్నూల్‌కు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాకతో టిఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం కనబడిం ది. ఈ రోడ్ షో ,కార్నర్ మీటింగ్ లో నాయకులు మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్దన్ రెడ్డి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి బీరం హర్షవర్ధన్ రెడ్డి గువ్వల బాలరాజు జైపాల్ యాద వ్ ఎమ్మెల్యేలు కృష్ణమోహన్ రెడ్డి అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు పార్టీ ముఖ్య నేత చల్లా వెంకటరామిరెడ్డితో పాటు వేలాదిమంది ప్రజలు పాల్గొన్నారు.



## బంగారం స్వాదీనం చేసుకున్న కోహెడ ఎస్ఐ తిరుపతి

**కోహెడ ఏప్రిల్ 27 (జనం సాక్షి):**
మండలం లోని బస్వాపూర్ గ్రామ శివారులో 25 తులాల బంగారని పట్టుకున్నా ఎస్ఐ తిరుపతి. తిపని శ్రీహరి తండ్రి లక్ష్మయ్య కరీంనగర్ నుడి అక్కన్నపల్లి గ్రామం నంగునూరు మండలం సిద్దిపేట నివాసి అక్కనపల్లికీ బయలుదేరగా బస్వాపూర్ శివారులో 25 తులాల బంగారాన్ని ఎస్ఐ తిరుపతి పట్టుకున్నారు. తదనంతరం ఎఫ్ఎస్టీ టీం లీడర్ దేవేంద్రకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం పంచనామా చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఖాన్, కానిస్టేబుల్ బి రమేష్, ఏ రాజ్ కుమార్ రికార్డ్ అసిస్టెంట్, జీ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



## నీలం మధుకు మద్దతుగా కౌన్సిలర్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నేడు బొల్లారంలో ర్యాలీ

**పటాన్ చెరువు ఏప్రిల్27(జనం సాక్షి)**
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నేడు ఉదయం 11 గంటలకు బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కి మద్దతుగా ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమానికి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు ఆటో యూనియన్ నాయకులు, కార్మిక నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ ప్రతినిధులు, అభిమానులు, ప్రతి ఒక్కరు హాజరుకానున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు సకాలంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## ఘనంగా బేతాలస్వామికి బోనాలు

**అల్లాదుర్గం ఏప్రిల్ 27 (జనం సాక్షి)**
మండల కేంద్రమైన అల్లాదుర్గంలో జరుగుతున్న బేతాళ స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా శనివారం బేతాళ స్వామికి బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ బద్దంగా బోనాల నెత్తుకొని బాజా భజంత్రీలతో ఊరేగింపుగా బయలు దేరి స్వామి వారి ఆలయం చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు చేసి. బేతాళ స్వామికి బోనాలను సమర్పించారు.

## నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధం కండి

కొందరు మధ్యాహ్నం భోజనానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిసి మే 1 నుంచి జూన్ చివరి వరకు మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటు చేస్తామని ఆయన విద్యార్థులకు హామీ ఇచ్చారు. టీఎస్‌పిఎస్‌సిని ప్రక్షాళన చేశామని, న్యాయ పరమైన సమస్యలు లేకుండా ఉద్యోగాల కల్పన చేస్తామని ఆయన చెప్పారు. ఉద్యోగస్తులు పడుతున్న సమస్యలు మాకు తెలుసని, సరియైన ప్లాట్ ఫాం దగ్గర వాటికి పరిష్కారం ఉంటుందని ఆయన చెప్పారు. పోటీ పరీక్షలకు తక్షణం అవసరమైన పుస్తకాలను ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగార్థులకు జాబ్ క్యాలెండర్ ను త్వరలో ప్రకటిస్తామని ఆయన చెప్పారు. రానున్న రోజుల్లో లక్షల కొద్దీ ఉద్యోగాలు ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో రానున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఇప్పుడు ప్రధానంగా నిరుద్యోగ సమస్య మనముందు ఉందని, అందుకే మూతపడిన 3 వేల పాఠశాలలను ముఖ్యమంత్రి జూన్‌లోనే తెరిపించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు వేయండి

### సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి

**సదాశివపేట ఏప్రిల్ 27 (జనం సాక్షి):**
సదాశివపేట మండలంలోని ఆరూరు కోణాపూర్ నాగులపల్లి గ్రామాలలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీల మధుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఇంటింటి ప్రచారంలో భాగంగా మీ అమూల్యమైన



ఓటును కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలమదుకు వేయాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దన్న మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ ఆశిర్ రెడ్డి కోనాపూర్ మాజీ సర్పంచ్ నాయి కోటి మధు బీసీ సంఘం మాజీ డైరెక్టర్ పట్నం సుభాష్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## నాణ్యత ప్రమాణాలతో ప్రజల్లో మమేకమవ్వాలి

**మొదటి పేజీ తరువాయి..**
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజినెస్ చేసే ప్రతి ఒక్కరూ ప్రజల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి, ప్రజల్లో మనం గుర్తింపు తెచ్చుకున్నప్పుడే మనం చేసే ప్రతి చిన్న వ్యాపారమైన ముందుకు సాగుతుందన్నారు. ఎప్పుడు లాభాలు పరమావధిగా పెట్టుకోకుండా, నాణ్యత ప్రమాణాలు కలిగి వ్యాపారాలు కొనసాగిస్తే మున్ముందు వ్యాపారాలు ముందుకు సాగుతాయి అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చీర చందర్, రవి యాదవ్, గంధం దినేష్ పాల్గొన్నారు.

## మే 6న ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో ఈద్ మిలాప్

**మొదటి పేజీ తరువాయి..**
పెద్దలు, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ విభాగం నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ సందర్భం గా ప్రతి ఏటా నిర్వహించే ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని కొన్ని అనివార్య కారణాల వలన ఈ సంవత్సరం ఏర్పాటు చేయడం జరగలేదని.. ఈ నేపథ్యంలో ఈద్ మిలాప్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్, మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు సోమి రెడ్డి, నగేష్ యాదవ్, మెరాజ్ ఖాన్ పాల్గొన్నారు.

## ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించాలి

**నర్సాపూర్, ఏప్రిల్ 27 (జనం సాక్షి)**



ఆర్టీసీ కార్మికులు కష్టపడి ఆదాయాన్ని పెంచేలా కృషి చేయాలని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ప్రభులత అన్నారు. శనివారంమెదక్ డిపో మేనేజర సుధాతో కలిసి నర్సాపూర్ బస్ డిపో బస్టాండ్, పెట్రోల్ పంపులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికులకు మెరుగైన అందించాలని, ఆదాయాన్ని గడించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వేసవికాలం దృష్ట్యా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని అందుబాటులో అందిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ వీరబాబు, ఎస్టిఐ లక్ష్మణ్, డిప్యూటీ ఈఈ మనోహర్ రావు, డిపో ఇన్చార్జ్ శ్యాంసుందర్ గౌడ్, సిస్టం సూపర్వైజర్ వెంకటేష్ గౌడ్, అసిస్టెంట్ ఏఈ రాథోడ్, ఏఈ అనుపమ రెడ్డిసిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్లో చేరిన బిజెపి,టిఆర్ఎస్ నాయకులు

**తూప్రాన్ ఏప్రిల్ 27(జనం సాక్షి):**



తూప్రాన్ మున్సిపల్ వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. తూప్రాన్ బిజెపి నాయకులు మాజీ సర్పంచ్ వీర్ కుమార్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డ్ మెంబర్లు సిద్ధిరాములు. బొల్లు వెంకటేష్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, పార్టీ అధ్యక్షులు పల్లెర్ల రవీందర్ గుప్తా, యూత్ అధ్యక్షులు నాగరాజు గౌడ్, మామిండ్ల కృష్ణ, కౌన్సిలర్ శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.